Estd 1925 Reg H 48

...APATRIKA
...erabad. Dt.
... సంచిక 258
... వెల 0-1-0
... ఆదివారం
28 — 10 — 1956

గోలకొండపత్రిక

100326

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

కుష్ఠు & బొల్లి
సకల నవామేహ, చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స మా అత్యద్భుత కుష్ఠుభోగ నివారిణి. ధనికులకు, పేదలకు ముఖ్య తరగతి వారికి అందుబాటులో వుండేటట్లు తయారు చేయబడినవి.
రెడ్డి అండ్ కో.,
(రిజిస్టర్డు) స్థాపితం. 1920.
బ్రాంచి ఆఫీసు:- 3550, కింగ్స్‌వే నికింద్రాబాదు.
H. O. గోపాలపురం, (వయా) తణుకు తూ. గోదావరి (జిల్లా)

30 వ తేదీన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గసభ్యుల పేర్ల ప్రకటన

మంత్రుల సంఖ్య 13 నుండి 15 వరకు ఉంటుందని శ్రీ సంజీవరెడ్డి

కొన్నిరోజుల తరువాత ఉపమంత్రుల నియామకం

తెలంగాణ మంత్రుల నిర్ణయంపై శ్రీ బూర్గుల, రంగారెడ్డి, జె.వి.లతో చర్చలు

హైదరాబాదు, అక్టోబర్ 27

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కానున్న శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తెలంగాణనుండి ఎవరిని మంత్రివర్గంలోనికి తీసుకొనాలనే అంశంపై నేడు హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు, రెవిన్యూమంత్రి శ్రీ కొండా వేంకట రంగారెడ్డి, పి. సి. సి. అధ్యక్షులు శ్రీ జె. వి. నర్సింగరావుగారలలో రెండు గంటలపాటు చర్చలు జరిపారు. కొత్త మంత్రివర్గంలో ఐదుగురు తెలంగాణవారుంటారని, ఉపమంత్రులలో కూడ 40శాతిప్రాతినిధ్యం తెలంగాణకులభిస్తుందని తెలుస్తున్నది.

"ఆంధ్ర ప్రదేశ్ మంత్రిమండలి సంఖ్య 13 నుండి 15 వరకు ఉండగలదు. కర్నూలునుండి తిరిగివచ్చిన తర్వాత 30 వ తేదీన మంత్రిమండలినిగూర్చి తుది ప్రకటననుచేయగలను" అని శ్రీనీలం సంజీవరెడ్డిగారు నేడు ప్రకటించారు.

ఢిల్లీనుండి వచ్చిన తర్వాత లేక్‌వ్యూ గెస్టుహౌస్‌లో నేటి మధ్యాహ్నం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తమ మంత్రివర్గంలో ముగ్గురి ఎవరూఉండబోరని జహీరాబాద్ ఉపమంత్రులలో ఒకరిని తీసుకొనవలసనని వారిపేరు నవంబర్ మొదటివారములో చెప్పడిచేయ బడగలదని అన్నారు-

"ఇప్పుడు ప్రధానంగా మంత్రిమండలి దాని సంఖ్యనుగూర్చి ఆలోచించుచున్నది. ఈ విషయమై ముఖ్యమంత్రి రామకృష్ణారావు రెవెన్యూమంత్రి కె. వి. రంగారెడ్డి హెచ్.పి.సి.సి. అధ్యక్షులు జె.వి.నరసింగరావుగార్లతో సంప్రదించిన్నాను. కర్నూలు వెళ్ళినతర్వాత శ్రీ బి. గోపాలరెడ్డిని మంత్రివర్గంలోచేర్చుకొనేందుకై సంప్రదించగలను" అని తెలిపారు శ్రీసంజీవరెడ్డి.

పత్రికాప్రతినిధులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, క్రొత్తఢిల్లీలో కాంగ్రెసు హైకమాండ్‌తో సాధారణ చర్చను మాత్రమే జరిపానని మంత్రిమండలి సభ్యుల పట్టికను ఏమీవారికి ఇవ్వలేదని అన్నారు- మంత్రిమండలిలో ఎంతమంది ఉండగలరని అడుగగా ఎవరిని తీసుకోవాలో నిర్ణయమైన, సంఖ్య దానంతట అదే నిర్ణయం కాగలదన్నారు-

ఉపముఖ్యమంత్రిత్వాన్ని ప్రస్తావిస్తూ ఆ పదవికి ప్రత్యేక అధికార పరిధులు ఏమీ ఉండబోవని అయినా తెలంగాణానుగూర్చికడుదృష్టి కొనబడిన ఒప్పందం కు- చ- తప్పకుండా అమలుజరుపక బడగలదన్నారు- హైకమాండ్‌లో జరిగిన సంప్రదింపులు యథాప్రకారం జరిగేవేనని వానికి ఏమి ప్రత్యేకత లేదని సూచించారు-

ఆంధ్రప్రదేశ్ స్వీకరణను గూర్చి ప్రాంతం వారు ఎన్నుకోబడగలరా అని అడుగగా తెలంగాణా లేక ఏ ప్రాంతం వారయ్యేది చెప్పలేమని అసెంబ్లీసభ్యులు ఎవరినైనా ఎన్నుకొనవచ్చునని అన్నారు.

హైదరాబాద్‌కు రాక

కవిరాజ్ పండిట్, దుర్గా ... వైద్య వాచస్పతి, ప్రఖ్యాత ... కల్ప కనిపెట్టినవారు. ... బాద్ నందు ... 29 వ తేదీ ... హోటల్ ... స్తు, ఫోన్: 5591 ... సంబంధ వేళలు: ... 30 నుండి మ॥12-30 మరియు సా॥ 4-0 గం॥ నుండి 7-30 గంటలవరకు వారిని కలసి సలహా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

'నవరత్న కల్ప' వాడండి. రవలు, రత్నములు, ముత్యములు పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి వజ్రాలమిశ్రమ విజయవగల రాళ్ళు కలిసినవి.

అన్నివిధముల దీర్ఘవ్యాధుల నిర్మూలనకు:
సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే మందు-
అన్నిరకాల్యాంధులఅడ్డనులకు మరియు ఉదిత విటలేదరుకు వాడియండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City India
Grams: Navaratna.

పాఠకులకు విజ్ఞప్తి

ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవ సంచిక ప్రతి పంపుమని ప్రతి దినము అనేక కార్డులు వచ్చుచున్నవి. మా చందాదారులకు తప్పక పంపగలము. చందాదారులు కాని వారు 0-5-0 అణాల స్టాంపులు పంపుచు పూర్తి చిరునామా ఇచ్చిన వారికి సంచిక పోస్టుద్వారా పంపగలము.

మేనేజరు
గోలకొండ పత్రిక

నిర్దిష్టమైన విధానం ఏమీ లేదు

రాష్ట్ర మంత్రివర్గాల సంఖ్యాబలం, ఉపమంత్రుల నియామకంపై ఢిల్లీ వైఖరి

హైదరాబాద్, అక్టో 27

కాంగ్రెసుప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణ ఢిల్లీనుండి బెంగుళూరు వెడుతూ బేగంపేట విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ రాష్ట్రమంత్రివర్గాల సంఖ్యాబలం విషయంలోగాని, ఉపమంత్రులనియామకంవిషయంలోగాని "నిర్దిష్టమైన విధానం" ఏమీలేదన్నారు.

వివిధ రాష్ట్రాల కాంగ్రెసుశాసన సభాపార్టీ నాయకులుగా ఎన్నికైన నాయకులందరూ కేంద్ర కార్యమంత్రి బోర్డులో చర్చల్ని ముగించుకొన్నారని, వారు తమ మంత్రివర్గాల్ని నిర్మించుకోవడంలో సూచనలు చేయబడినవనీ ఆయనన్నారు.

శ్రీమన్నారాయణ రేపు బెంగుళూరులో మూడవ మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కమిటీ సమావేశంలో పాల్గొంటారు.

మైసూరుకు 12గురు మంత్రులు

అదే విమానంలో బెంగుళూరుకు వెళుతున్న మైసూరు ముఖ్యమంత్రి కానున్న శ్రీ ఎస్. నిజలింగప్ప తన మంత్రివర్గంలో 12 గురు సభ్యులుంటారన్నారు. అయితే సంఖ్య ఒకటి ఎక్కువ లేక ఒకటి తక్కువ ఉండటం సంభవమే నన్నారు. అక్టోబర్ 30 వ తేదీన మంత్రుల పేర్లు ప్రకటింప బడుతాయన్నారు.

ఇంతకుముందు యిక్కడికివచ్చిన బాంబాయి ముంత్రి శ్రీ ఎం. పి. పాటిల్ బెంగుళూరుకు బయలుదేరి వెళ్లారు. (యు. పి. ఐ)

హైకోర్టుల ప్రధాన పీఠాలు

రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, అక్టో 27

రాష్ట్రాల పునర్విభజన చట్టం 1956 లో సెక్షన్ 51 వ సెక్షన్ క్రింద నూతన రాష్ట్రాల హైకోర్టు ప్రధాన పీఠాలు ఈ క్రింది ప్రదేశాలలోఉండాలని రాష్ట్రపతి నిర్దేశించారు.

బొంబాయి- బొంబాయి, మధ్య ప్రదేశ్ - జబల్‌పూర్ (రాజధాని భోపాల్‌లో ఉంటుంది), పంజాబ్- చండీఘర్, కేరళ - ఎర్నాకులం (రాజధాని తిరువేంద్రంలో ఉంటుంది), మైసూరు - బెంగుళూరు, రాజస్థాన్ - జోధ్‌పూర్ (రాజధాని జైపూర్‌లో ఉంటుంది).

దేవీసింగ్ చౌహాన్

మరాట్వాడా అడ్‌హాక్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడుగా ఎన్నిక

హైదరాబాద్, అక్టో 27

హైదరాబాద్ మాజీమంత్రి శ్రీ దేవీసింగ్ చౌహాన్ మరాట్వాడాఅడ్‌హాక్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగా నాందేడ్‌లో జరిగిన కాంగ్రెసు ప్రతినిధుల సమావేశంలో ఎన్నుకోబడినారు.

మరాట్వాడా ఎన్నికల కమిటికి శ్రీ దేవీసింగ్ చౌహాన్, బాబా సాహెబ్ సావనీకర్, శంకర్ రావు చౌహాన్, తుల్సీరాం కాంబ్లే, డి-జి-బిందూ, బి-జి- గాథ, హరిశ్చంద్ర పాటిల్ ఎన్నుకోబడినారు. వచ్చే జనరల్ ఎన్నికలవరకూ యీ ఎన్నికల కమిటీ పనిచేస్తుంది.

యూనివర్సిటి సెనెటు సమావేశం

హైదరాబాద్, అక్టో 27

పునర్నిర్మాణం చేయబడిన ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనెటు నేటిసమావేశంలో ఏకగ్రీవంగా ఎస్- నరోత్తమరెడ్డి ఎం-పి శ్రీ బానుదేవ నాయక్ గారలు యూనివర్సిటి కౌన్సిల్‌కు ఎన్నుకొనబడినవి. వీరి కాలపరిమితి రెండుసంవత్సరాలు.

శ్రీమతి మానుమూబేగం ఎం-ఎల్-ఎ- ఆర్థిక కమిటికి డాక్టర్ శ్రీ దేవి ఎక్స్‌టెన్షన్ లెక్చర్ కమిటికి ఎన్నుకొనబడినారు.

సెనెటు సమావేశానికి వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎస్- భగవంతం అధ్యక్షత వహించారు. సమావేశ ప్రారంభంలో హుసేన్ అలీఖాన్ మరణానికి విచారాన్ని తెలియచ్చేసూ సంతాప తీర్మానం ఆమోదింపబడినది.

సమ్మె విరమిస్తే అప్పుగా 15 రోజుల వేతనం

ఆరు ప్రభుత్వ సంస్థలలోని కార్మికులకు

హైదరాబాద్, అక్టో 27

22 రోజులుగాజరుగుతున్నసమ్మెను విరమింపజేసే తలంపుతో హాయిద్రాబాద్ ప్రభుత్వం 6 ప్రభుత్వ సంస్థలలోని కార్మికులకు 15 రోజుల వేతనాన్ని అప్పుగా మంజూరి చేయడానికి నిర్ణయించినది. కార్మికులు వెంటనే పనిలో ప్రవేశిస్తే యీ అప్పు లభిస్తుంది. ఈ అప్పు 15 దఫాలలో తిరిగి రాబట్టబడుతుంది.

అక్టోబర్ 6 వ తేదీనుండి చేసిన నాలుగు కరువుభత్యం కాచ్చిందబడాలని కోరుతూ సుమారు 6 వేలకు పైగా కార్మికులు సమ్మెచేస్తున్నారు.

మహదేవ్ సింగ్ ప్రకటన

కార్మికుల సమ్మెను నడిపిస్తున్న రాష్ట్ర మజ్‌దూర్ సంఘాధ్యక్షుడు శ్రీ బి-ఎస్- మహదేవ్‌సింగ్ ఎలక్ట్రిసిటీ, పి-డబ్ల్యు-డి- వర్క్స్ పాపుల కార్మికులు రోజురోజులలో మరలో చేరకుంటే వారిని తొలగించి క్రొత్త వారిని నియమించడం జరుగుతుందని ప్రభుత్వం చేసిన ప్రకటనను ప్రస్తావించి అదేజరిగితే హాయిద్రాబాద్ లోనేగాక మొత్తందేశంలోనే రెడ్ యూనియన్ ఉద్యమానికి మహా పరాభవం జరుగుతుందన్నారు. యిట్టి పెదిరింపును తనజీవితంలో ఎన్నడూ చూడలేదన్నారు.

కేవలం సోషలిస్టు వ్యవస్థనమాజ స్థాపన ఆశయాన్ని పల్లె పేనినంత మాత్రాన ప్రజలకు సంతృప్తికలగదని వాటిని ఆచరణలో పెట్టాలనీ ఆయన పేర్కొన్నారు- ఈవిషయమై కార్మికుల సమస్యలపట్ల సానుభూతిని చూపవలసిందని ఆయన ప్రజలనుకోరారు-

బహిరంగ సభలో నెహ్రూ ప్రసంగం

నవంబర్ 1 న సాయంత్రం 5 గంటలకు ఫతేమైదాన్‌లో

హైదరాబాద్, అక్టో 27

ప్రధాని నెహ్రూ నవంబర్ 1 వ తేదీన ఫతేమైదాన్‌లో ఉదయం 10 గంటలకాక సాయంత్రం 5 నుండి 6 గంటల మధ్య బహిరంగసభలో ప్రసంగిస్తారు.

బ్రహ్మాండమైన సమ్మె

నేటినుండి అరబ్ దేశాలన్నిటా ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టో 27

ఇంతవరకూ ఎన్నడూ అరబ్ ప్రపంచంలో కనివినిఎరగనంతటి పెద్ద సమ్మె ఫ్రెంచి అధికారులు జాతీయ అల్జీరియా నాయకులు బందుగురిని అరెస్టు చేసినందుకునిరసనగా పర్షియా సముద్రంనుండి అట్లాంటిక్ సముద్రం వరకుగల విశాలమైన భూభాగంలో జరుగుతుందని సుధ్యశ్రేయ వార్తా సంస్థ విడుదల చేసిన వార్త తెలుపుతున్నది.

ట్యూనీషియా రాజధానిలో మొరాకో సుల్తాన్ తమతులలో చర్చలకు వారు బయలుదేరుతుండగా అరెస్టు చేయబడినారు.

ఉత్తర ఆఫ్రికాలో ఫ్రెంచివలస తత్వానికి నిరసనగా ఈ సమ్మె కొనసాగుతుంది.

అరబ్ దేశాలన్నీ కలసిఅట్టిదర్యకు పూనుకోవడం చరిత్రలోక్రొత్తతంగం. మొరాకో, ట్యూనీషియాకలసి ఈవిషయమై పని చేస్తున్నవి.

మొరాకో మంత్రి మండలి రాజీనామా

నూతన మంత్రిమండలి నిర్మాణానికియత్నం

రాబాట్, అక్టో 27

మొరాకో అయిదవసుల్తాన్ మహమ్మద్‌కు ప్రధాని సిబెర్కై తనమంత్రిమండలి రాజీనామాను సమర్పించారు. సుల్తాన్ వీరిరాజీనామానుఅంగీకరిస్తూ ఇంకొక మంత్రివర్గాన్ని స్థాపించవలసినదిగా కోరారు.

సిబెర్కై నిర్వరచే నూతనమంత్రివర్గంలో చేరడానికి డెమాక్రాటిక్ పార్టీ నిరాకరించినన- ఈ పార్టీ ప్రతిపక్షానికు అధికారాన్యాగల రెండుశాఖల ఇవ్వజూపినందుకు యీ విధంగా నిర్ణయించుకొనడం జరిగినది.

పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ అయిదుగురు అల్జీరియా జాతీయ నాయకులనుఫ్రాంచిహారు అరెస్టుచేయడంపై నిర్మదిన క్లిష్టపరిస్థితిని ఎదుర్కొనడానికి ఇప్పటికన్నా బలమైనప్రభుత్వం అవసరమని అందువల్ల ప్రస్తుత మంత్రిమండలి రాజీనామా ఇచ్చినదని కొత్తమంత్రివర్గం త్వరలోఏర్పరచబడగలదని అన్నారు.

సోషలిస్టుపార్టి సభ్యత్వం

ఇప్పటివరకు 143503 మంది

హైదరాబాద్, అక్టో 27

భారత సోషలిస్టు పార్టీ సభ్యత్వం ఈనెల 15వ తేదీవరకు 143503 అని కేంద్ర కార్యాలయం నుండి తెల్లడి చేయబడినది. ఇందులో 8307 అనుబంధ సభ్యులు కలరు. యు. పి. లో సోషలిస్టు పార్టీ సభ్యత్వం 59389 కలదు. తమిళనాడులో 12204 వచ్చే జనరల్ ఎన్నికలలో పోటీ చేయడానికై 15 నుండికి క్లియరెన్స్ సర్టిఫికెట్లు జారీ చేయబడినవి.

ఆంధ్రజిల్లాలలో రాష్ట్రావతరణోత్సవం

ప్రతిజిల్లాకు రు. 500 మంజూరి

హైదరాబాద్, అక్టోబర్ 27

ఆంధ్రప్రదేశ్ ప్రారంభోత్సవ సందర్భంలో జరిపేఉత్సవాలకు ప్రతి జిల్లాకు రు. 500 లను ఆంధ్ర ప్రభుత్వం మంజూరి చేసింది తెలంగాణ జిల్లాలకుకూడ అట్టిమంజూరీ యివ్వాలిందిగా ఆంధ్ర ప్రభుత్వం హాయిదరాబాద్ ప్రభుత్వానికి సూచించినది.

పశ్చిమ బెంగాల్‌కు గవర్నర్‌గా నియమించబడిన మహారి పద్మజా నాయుడు తన క్రొత్తపదవిని స్వీకరించడానికై అక్టోబర్ 31 వ హైదరాబాద్‌నుండి రైలులో కలకత్తాకు బయలుదేరుతున్నది.

ప్రతి ఒక్కరి అభివృద్ధికీ సమాన అవకాశాలు

ఉండగల సోషలిస్టువ్యవస్థ సమాజ నిర్మాణానికే ఇండియా శ్రమిస్తున్నదని ప్రధాని నెహ్రూ వివరణ

అలహాబాద్, అక్టో 27

ప్రధాని నెహ్రూ నేడిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ కుల, మత వ్యత్యాసాలలో నిమిత్తం లేకుండా ప్రతిఒక్కడూ అభివృద్ధిచెందడానికి సమాన హక్కులు, అవకాశాలు ఉండే సోషలిస్టువ్యవస్థపై సహకార సామ్యవాదాన్ని రూపొందించే నిమిత్తం ఇండియా కృషిచేస్తున్నదని అన్నారు

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆశయము ఉన్న నవ భారత నిర్మాణానికి పునాదులు వేయడమని ఆయన అన్నారు.

చాలమంది అసలు సోషలిజమ్ అంటే యేమిటో తెలియకుండా దానిగురించి మాట్లాడుతారని శ్రీ నెహ్రూ అన్నారు. 100 సంవత్సరాల క్రితం భావించబడే సోషలిజమ్ ఉత్పత్తిని హెచ్చించి దానిని అందరికీ సమానంగా పంచడం అనే అర్థాన్ని కలిగిఉండేది. కలవారినుండి సంపత్తిని లాగుకొని లేని వారికిచ్చి ఈవిధంగా దారిద్ర్యాన్ని అందరి సుఖాన్ని పంపిణీ చేయడం సోషలిజమ్ కాదు

భారత ప్రభుత్వం భారీ పరిశ్రమలు, ఇన్సూరెన్సు కంపెనీలను జాతీయంచేసి ఇంపీరియల్ బ్యాంకును స్టేట్ బ్యాంక్‌గా మార్చింది. అయితే బ్యాంకుల్ని జాతీయంచేయడం దేశ అభ్యున్నతికి నష్టకరం. గ్రామాల్లో బ్యాంకింగ్ సౌకర్యాల్ని కలిగించాలి.

వ్యవసాయ సహకార సంస్థల్ని రూపొందించడం ద్వారానే రైతుల పరిస్థితి బాగుపడగలదని వారికి నచ్చచెప్పాలి.

యువకులకు విజ్ఞప్తి

భారత ప్రధాని నెహ్రూ నేడు యిక్కడ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ త్వరితగతిని మారుతున్న ప్రపంచ గమనానికి అనుగుణంగా మనస్సును, శరీరాన్ని అభివృద్ధి చేసుకొనవలసిందిగా దేశంలోని యువకులకు విజ్ఞప్తిచేశారు

తమ దేశంలోనూ, యితరదేశాలలోనూ ఏమిజరుగుతున్నదీ గమనించవలసిందనీ, పరిస్థితుల్ని వాస్తవిక దృష్టితో చూసి కాలతెలివైనవిధంగా ఆలోచించవలసిందిగా శ్రీ నెహ్రూ విద్యార్థులను కోరారు-

దేశభవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను స్వీకరించడానికిగాను వారు కేవలం డిగ్రీలై దడవక తమచుట్టూ ఉండే పరిణామయంపట్లా శ్రద్ధగైకొనాలన్నారు వారుభారత దేశపుఆదర్శ పౌరులు కావాలనుకుంటే క్రమశిక్షణ కర్తవ్య పరాయణంతో వ్యవహరించాలని అన్నారు.

నెహ్రూసభలో గందరగోళం

అలహాబాద్, అక్టో 27

ప్రధాని నెహ్రూ నేటి ఉదయం విశ్వవిద్యాలయ సెనెట్ హాలులో విద్యార్థుల సమావేశంలో ప్రసంగించబోగా కాలి గందరగోళం ఏర్పడి 15 నిమిషాలవరకూ ఆయన మాట్లాడే అవకాశం లేకుండా పోయింది. హాలులో కూర్చుండడానికిఅవకాశం లేనివారు శ్రీ నెహ్రూను చూడగోరి మూడుకు త్రోసుకొనివచ్చారు.

హంగరీ కొత్తప్రభుత్వం

ప్రధాని ఇమ్రి నాగేచేఏర్పాటు

వియన్నా, అక్టో 27

హంగరీ ప్రధాని ఇమ్రి నాగే నూతన "నేషనల్ ఫ్రంట్" ప్రభుత్వాన్ని ప్రకటించాడు. ఉప ప్రధాన మంత్రులుగాఅప్రోఅంటల్, జోసఫ్ బోగ్డా, ఫెరెంక్ ఎండాయ్‌లు, విదేశాంగమంత్రిగా ఇమ్రె మార్టల్ ఎఫెంక్, వ్యవసాయమంత్రిగా బెలా కోవస్స్ మరో 20 మంది మంత్రులు యిందు ఉన్నారు.

తిరుగుబాటుదార్లతో పోరాడడానికి కార్మికుల దళాలను నెలకొల్పడానికి నూతన ప్రభుత్వం నిర్ణయించినది.

కడపటి వార్తలు

నెహ్రూకు విజ్ఞప్తి

బ్యూరోస్, అక్టో 27: హంగరీలో జరుగుతున్న రక్తపాతాన్ని నిరోధించడానికి శౌర్యం కలిగించుకొనవలసిందిగా మాజీహంగరీప్రధాని ఇమ్రెనాగీ భారత ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తి చేశారు. గత కొద్ది రోజులుగా రష్యన్ సైనికులు నిరాయుధులయిన హంగరీ ప్రజలను హతమారుస్తున్నట్లు ఆయన నెహ్రూకు తెలిపారు. 'శాంతియత పరిష్కారాలను సాధించే యోధులు మీరు ఈవిషయములో శౌర్యం కలిగించుకోవాలి" అని ఆయన కోరారు.

పట్టణాలకు స్వాతంత్ర్యం

బెల్‌గ్రేడ్, అక్టో 27: గైర్ జాల్నర్, వాన్, బాతవాన్ పట్టణాలు స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నట్లు హంగరీలోని గైర్ రేడియో ప్రకటించింది.

విద్యార్థుల సమావేశంలో ప్రసంగించబోగా కాలి గందరగోళం ఏర్పడి 15 నిమిషాలవరకూ ఆయన మాట్లాడే అవకాశం లేకుండా పోయింది. హాలులో కూర్చుండడానికిఅవకాశం లేనివారు శ్రీ నెహ్రూను చూడగోరి మూడుకు త్రోసుకొనివచ్చారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము
హైదరాబాదు
1957 సం॥ జనవరి 1వ తేదినుండి ఫిబ్రవరి 10వ తేదివరకు
ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో మైక్రఫోన్ నిర్మించుటకు గాను నియమిత ఫారములమీద టెండర్లు కోరబడుచున్నవి. ఈ ఫారములు హైదరాబాదు మొఘల్‌జాహీరోడ్, సైనున్న ఎగ్జిబిషన్ కార్యాలయము నుండి పొందగలరు. టెండర్లు అందచేయుటకు 6-11-1956 ఆఖరు తేది.

ప్రభుత్వము మాట తప్పుతుందా?

హైదరాబాద్, అక్టో 27

హైదరాబాద్‌నగర అభివృద్ధిశాఖ వారు తక్కువ ఆదాయముగల అధికార అనధికార్లకొరకు, బర్కత్ పూరా, గుల్లేపల్లి, బంజగుట్ట మొదలగు ప్రదేశములలో కట్టించుచున్న ఇండ్లు పూర్తికావచ్చుచున్నది. కొన్ని నెలల క్రిందనే అర్హులైన ధనముకట్టి హైదరాబాదు నిష్ఠా మీద ఇండ్లు తీసికొనదలచిన వారు దరఖాస్తులు పెట్టుకొనవలసినదిగా కోరబడిరి. దరఖాస్తులు మంజూరు చేయుటకు అధికార అనధికార సభ్యులతోకూడిన ఒక కమిటీ ఏర్పాటు అయ్యెను దరఖాస్తులు పరీక్షింపబడి, ఇండ్ల అలాటుమెంటు కూడ జరిగింది. ప్రభుత్వ కోరిక ప్రకారము కిస్తు కొంతకట్టిరి. ఇంకా ముద్దతు ఉన్నందున కొంత మంది దానికి సిద్ధపడుచున్నారు. స్టాంపు మీద కొండరు అగ్రిమెంటుకూడ పూర్తి చేయించారు. ఇది గాక దరఖాస్తుదార్లు ప్రస్తుతమున్న ఇండ్ల వివరములు కూడ గవర్నమెంటుకు తెలియచేయబడ్డవి. ఇక వారము రోజులలో వారు ప్రవేశించు ఏర్పాటు అయినది. ఇట్టి తరుణంలో ఈ ఇండ్ల పన్నింటిని ఆంధ్రనుండివచ్చు అధికారులకే ఇయ్యవలసినదిగా ఆజ్ఞలు వచ్చినట్లు వార్త వెలువడినది. ఇట్టి కాదర్ పాహా హుకుం కాల అన్యాయము. బయటినుండి వచ్చువారికి సహాయము చేయదలుస్తే అలాట్ మెంటు చేయబడిన దరఖాస్తుదారుల ఇండ్లను ఇప్పించవచ్చును కాని, ముప్పది సంవత్సరాల కిస్తులమీద ఇండ్లను కొన్నవారికి గృహముల నియ్యకుండుట సమంజసము కాదు. వీరిలోకూడ చాల మంది రు. 300/-కు మించి నెల జీతముల తీసికొను అధికారులే. వచ్చువారి కొరకు స్థానికులను ప్రభుత్వము ఇబ్బంది పెట్ట కూడదు. (మా-వి)

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ వేడుకలు

హైదరాబాద్, అక్టో 27

ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవాల సందర్భంలో నవంబర్ 1 నుండి 3 వరకు వై ఎమ్-సి-ఎ- హైదరాబాద్ విస్తృత కార్యక్రమాన్ని ఏర్పరచినది.

ఆంధ్రప్రదేశ్‌కు కాబోయే ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి శ్రీ వి-బి- రాజు, జస్టిస్ చంద్రారెడ్డి గారలు గౌరవఅతిథులుగా ఉండగలరు.

హైస్కూళ్ళు, కళాశాలల విద్యార్థుల వక్తృత్వపోటీలు, ఆటలపోటీలు, బహిరంగసభలు, బహుమతుల పంపకం, సభ్యుల విందు మున్నగునవి ఈ కార్యక్రమములలో కలవు.

మదీనా దర్బార్ బత్తి

నెం. 8.

దక్షిణభారతమున ప్రతి గృహములో ఉపయోగించ బడుచున్నవి

ప్రతిచోట దొరుకును..

K. P.





మర్నుఖ సం॥ ఆశ్వయుజ బహు ౯. ఉ. 8-15 ఉపరి దశమి తె. 6-5 ఆశే). ఉ- 9-16

రా. వ. 8-32 మొ; 10-2 వరకు. అక్టోబరు 29 బుధ ఏకాదశి సోమవారము తె. 3 59 మధ్య. ఉ. 7-49 మ వ. 3-22 మొ; 4-52 వరకు. స్మార్త ఏకాదశి.

సస్వరం - అమరం

సృష్టికిగల నశ్వరత్వం లోనే అమరత్వంగలదు. అది ప్రవాహము. దాని రూపు మారుచునే యుండును. చలనము లేని జలరాశి మురికి గుంట యగును.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 అక్టోబర్ 28

ఆదివారము

ఆసియా-యూరోపుల సామరస్యము

ఇంగ్లండు పూర్వప్రధాని లార్డు అట్లీ క్రొత్త ఢిల్లీలోని ఆలిండియా రేడియో కేంద్రమునుంచి చేసిన ప్రసంగం మిక్కిలిముఖ్యమైనది. ఆ ప్రసంగంలో భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చినతరువాత శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వము క్రింద యీ దేశములో జరిగిన సర్వతోముఖ అభివృద్ధిని ఆయన హర్షించినారు. ఈ దేశంలోని ప్రజాస్వామిక విధానాల అనుసరణను ఆయన ప్రశంసించినారు. ఇంగ్లండు, భారతదేశాల సభ్యమును మొదటినుండియు గుర్తించి, చిత్తశుద్ధితో అందుకు పనిజేసిన వారిలో మిస్టర్ అట్లీ ముఖ్యుడను సంగతి అందరికి తెలిసిన విషయమే.

ఈ ప్రపంచమున మిస్టర్ అట్లీ ఇంగ్లండు, భారతదేశాల మైత్రినిగూర్చి ప్రస్తావించి ఆసియా, యూరోపుల సామరస్యము యొక్క ఆవశ్యకతను ఉద్ఘాటించిరి. ఆయన తన ప్రసంగములో "……శాంతి సంరక్షణకు వివిధ దేశాలమధ్య సద్భావము అవసరము……. కామన్వెల్తు శాంతి సాధనకు పెట్టని కోట. దానిలో ఇండియాకు ప్రత్యేక స్థానముకలదు. ఆసియాలోని ప్రాచీనసభ్యతా సాంప్రదాయాలకు భారతీయులు వారసులు. అంతేకాక తక్కిన ఆసియా దేశాలకన్న యూరోపును భారతీయులే యెక్కువ బాగుగా అర్థము చేసికొనినారు. యూరోపు దేశాలవారు తక్కిన దేశాల వారికన్న అధికులను భావము యిప్పుడు తొలగిపోయినది. ఇప్పుడు అందరము ఒకటే స్థాయిలోనున్నాము. యూరోపు ప్రజలకు--- అమెరికా, ఆస్ట్రేలియా మున్నగు దేశాలుకూడ యూరోపుజాతులక్రిందనే పరిగణన. ఆసియా ప్రజలకు ఎట్లు సామరస్యము కుదురగలదనునదియీ నాటి ముఖ్య సమస్య" అని వివరించినారు.

ఈ సందర్భమున కొన్ని సంగతులను గమనించవలసియున్నది. మిస్టర్ అట్లీ తెలిపినట్లు ప్రపంచ శాంతి కొరకు వివిధ దేశాలమధ్య సద్భావము అవసరము. ఈనాటి ప్రపంచములోని ప్రజలు శాంతి సాధనను కోరుచున్నారు. అయితే అక్కడ యుద్ధోన్మాదముకల కొన్ని శక్తులు ఉన్నవి. ఆ శక్తులు విజృంభింపకుండునట్లు చూడవలసిన బాధ్యత శాంతికాముకులందరిదీ కలదు. భారతదేశము శాంతి సాధనకొరకు తన సర్వ శక్తులను వినియోగించి కృషి చేయుచున్నది. భారతదేశ విదేశాంగ విధానము యొక్క ముఖ్యప్రాతిపదిక జగత్కల్యాణము.

మిస్టర్ అట్లీ యూరోపువారిలో అమెరికా, ఆస్ట్రేలియాలను కూడ చేర్చినారు. ఇది సమంజసముగనేయున్నది. కాని ఒక సంగతి మాత్రము స్పష్టముగా కనుపించుచున్నది. ఇంకను యూరోపువారిలో అందరికి సకలప్రపంచములోని ప్రజలందరు సమానులను భావము పూర్తిగా కలిగినట్లు కనపడదు. ఇటువంటి భావము లేదని వెల్లడిచేయు నిదర్శనాలు కొన్ని కలవు. దక్షిణాఫ్రికాలోని రంగు జాతుల మీద జరుగుచున్న అత్యాచారాలు ఇందుకొక నిదర్శనము. సామ్రాజ్యతత్వము మరియు వలస రాజ్యాల విధానమును ఇంకను యూరోపురాజ్యాలు కొన్ని అనుసరించు చున్నవి. ఒక దేశము మరొక దేశము మీద అధికారం చెలాయించు పద్ధతి అంతమొందవలెను. ఒక జాతి మరొక జాతి కన్న యెక్కువయను భావము తొలగిపోవలెను ఇటువంటి హృదయపరివర్తన యూరోపు దేశీయులలో వారు అమెరికా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, ఆసియాలలో యెక్కడనున్నప్పటికిని కలుగుట అవసరము. ఆసియా, యూరోపుల మధ్య సామరస్య సాధనకు యిటువంటి హృదయపరివర్తన అత్యవసరమయినది. భారతదేశము తన కర్తవ్యమును నెరవేర్చుచున్నది. ఇకముందు కూడ జగత్కల్యాణముకొరకు శక్తివంచనలేక కృషి చేయుటయే భారతదేశముయొక్క ఆదర్శము.

నైవేలీ లిగ్నైటు ప్రాజెక్టు

త్రవ్వకపు పనికి భూమి సేకరణ

మద్రాసు, అక్టో 27

నైవేలీ లిగ్నైటు ప్రాజెక్టు ప్రాంతంలో గనుల త్రవ్వకం ఉత్పత్తి కేంద్రాల స్థాపన, రైల్వే లైనులు, పరుగుపట్టుల నిర్మాణం, శిక్షణ కేంద్రాల సంస్థాపన మొదలైన కార్యకలాపాలకు 22 గ్రామాలలోని భూమి స్వాధీనపరచుకొనే కార్యక్రమం దశల వారీగా మూడు సంవత్సరాల కాలంలో అమలు జరుగుతుంది. ఈ కార్యక్రమాలకు భారత ప్రభుత్వం తన ఆమోదాన్ని తెలియ పరిచింది. ఈ భూమిని స్వాధీనం చేసుకోడంవల్ల అక్కడి ప్రజలకు ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పించే విషయమై శ్రద్ధ వహించాలని భారత ప్రభుత్వంకోరుతున్నది.

ఈ ప్రాజెక్టు ప్రాంతానికి 1,520 మైళ్ళ చుట్టు పరుగుల 10,000 ఎకరాల భూమిని నివాసులకుగాను మద్రాసు ప్రభుత్వం యిది వరకే యిచ్చింది.

కపాల పునర్నిర్మాణం

పక్క ఎముకల వినియోగం

మియామీబీచ్ (ఫ్లారిడా), అక్టోబరు 27

రోగియొక్క కపాల (స్కుల్) పునర్నిర్మాణానికి ఆతడిపక్క ఎముకలనే ఎలా వాడవచ్చునో ప్లాస్టిక్ పునర్నిర్మాణ శస్త్రచికిత్సకు సంబంధించిన అమెరికా సంఘంలో వర్ణించబడింది కపాలపు నగం మేరదాకా వున్న గాయాలను మూసివేయడానికి 18 మంది రోగులకు 60 పక్క ఎముకఅంట్లు బిగించే యబడినాయని ఒక శస్త్రవైద్యుడు సమావేశానికి హాజరయిన ప్రతినిధులకు చెప్పాడు- ఆ అంట్లు; నూతన అస్థి ధాతువును (బోన్‌టిష్యూ) ఉద్భవింప చేయడానికి జీవకణాలకు స్థావరంగా వినియోగ పడతాయని శస్త్రవైద్యులు అన్నారు- పక్కఎముకను జాగ్రత్తగా తొలగించి నట్లయితే, 34 రోజుల కల్లా పక్కఎముక మళ్లా పెర్పడుతుందని వారన్నారు- దానినికూడా అంటుకట్టడానికి వాడవచ్చుననీ, దాని స్థానంలో కూడాదు. మరొక ఎముక పెర్పడుందని భావించగానన్నవచ్చుననీ వారన్నారు. కపాలపు గాయాలను మూయడానికి లోహపుప్లేట్లు సాధారణంగా వాడబడుతున్నాయి. కాని పిల్లల విషయంలో మాత్రం, కపాలం పెరుగుతున్నకొద్దీ వాటిని మారుస్తూ వుండాలి-

---

1957-58వసంవత్సరానికి వార్షిక ప్రణాళిక తయారీ

రాష్ట్రాలకు ప్లానింగు కమిషను లేఖ

న్యూఢిల్లీ, అక్టోబరు 27

రాష్ట్ర ప్రభుత్వాలన్నీ 1957-58వ సంవత్సరానికి వార్షిక ప్రణాళికను రూపొందించడానికి విధానాలను సూచిస్తూ ద్వితీయ ప్రణాళిక లోని అభివృద్ధి కార్యక్రమాల దృష్ట్యా వచ్చే ప్రాముఖ్యతలలో సూచిస్తూ ప్లానింగుకమిషను వివిధరాష్ట్ర ప్రభుత్వాలకు ఒక లేఖను పంపింది-

1957-58వ సంవత్సరంలో అమలుజరుగవలచిన వివిధ కార్యక్రమాల పై తమ కార్యాచరణ ప్రతిపాదనలను రాష్ట్రప్రభుత్వాలు డిసెంబర్ మొదటి వారంలోగా ప్లానింగు కమిషన్‌కు అందచేయాలని ఆ లేఖలో కోరబడింది. ఆ ప్రతిపాదనలు రాష్ట్ర రాజధాని నగరాలలో జరిగే సమావేశాలలో చర్చించిన మీదట, ముఖ్య నిర్ణయాలు జరిగినతర్వాత 1957-58వ సంవత్సరానికి బడ్జెటు కేటాయింపులయిన తర్వాత, వార్షిక నివేదికలు తయారుచేయ బడగలవని ఆ లేఖలో వివరించబడింది.

రాష్ట్రప్రభుత్వాలు కార్యాచరణ ప్రతిపాదనలను తయారుచేసేటప్పుడు ఈ క్రింది అంశాలను గమనించాలని ఆ లేఖలో కోరబడింది.

పథకాలలో చేర్చబడి, యింతవరకు అమలుజరుగని పథకాలు ప్రస్తుతం అమలులోవున్నపథకాలకు పూర్తి కేటాయింపులు జరిగిన తరువాత పరిశీలింప బడుతాయి. విదేశ మారకాన్ని పెంపొందించే లేక ఆదాచేసే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఉంటుంది. శిక్షణ పథకాలకు అత్యధిక ప్రాధాన్యం యివ్వబడుతుంది: ఆ పథకాలు సాధ్యమైనంత త్వరలో అమలు జరగాలి. వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులను పెంపొందించే పథకాలకు అత్యధిక ప్రాధాన్యం యివ్వబడుతుంది. రవాణా ఇబ్బందులను తొలగించే పథకాలకు అధిక ప్రాముఖ్యం యివ్వబడుతుంది. క్రొత్తగాలభ్యమైన ఇరిగేషను విద్యుచ్ఛక్తి నదుపాయాలను వినియోగించే పథకాలకు అత్యధిక ప్రాధాన్యం యివ్వబడుతుంది. పరిశ్రమలు, రవాణా, విద్యుచ్ఛక్తులకు సంబంధించిన పథకాల సమన్వయం అత్యవసరం- స్థానిక ప్రజల శ్రమదానంతో అమలుజరిగే పథకాలకు ప్రాముఖ్యం యివ్వబడుతుంది-

ఈ రకమయిన సూచనలను ప్లానింగుకమిషను కేంద్ర మంత్రిత్వ శాఖలకు కూడా పంపింది- ప్లానింగు కమిషను నిర్దుష్టముగా ఆమోదించిన సూచనలను, ద్వితీయ ప్రణాళికలో చేర్చబడినవి మాత్రం పరిశీలింపబడతాయి-

జొన్నల నిల్వ

బియ్యం గోధుమల వలె సాధ్యపడదని శ్రీ జైన్

బోథన్, అక్టోబర్ 27

బియ్యం గోధుమల మాదిరిగా జొన్నలను నిల్వచేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి అజిత్ ప్రసాద్ జైన్ ఇక్కడ తెలిపారు.

ఢిల్లీకి బయలుదేరేముందు నిన్న ఉదయం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జొన్నలు ఎక్కువకాలం నిలువఉంచడానికి వలను పడదని అవి చెడిపోగలవని శ్రీ జైన్ అన్నారు. అత్యవసర పరిస్థితులైతే కొంతకాలం జొన్నలు నిల్వచేస్తూ వాటిని విడుదలచేస్తూ ఉండటానికి వీలు ఉండగలదని తెలిపారు. పంటల పరిస్థితి ధరలనుగూర్చి మాట్లాడుతూ ఈ సంవత్సరం దక్షిణాదిన పరిపంటబాగా పండగలదని ఆశిస్తున్నానని అన్నారు.

ప్రాథమికోపాధ్యాయుల జీతాలు

అక్టోబరు 1 నుండి కేంద్ర పద్ధతిపై హెచ్చింపు

హైదరాబాద్, అక్టో 26

ప్రాథమికోపాధ్యాయుల జీతాలు భారత ప్రభుత్వం స్థిరీకరించిన పద్ధతిపై శిక్షణ పొందిన మెట్రిక్యులేట్లకు రు. 40 చొప్పున, సుశిక్షిత మెట్రిక్యులేట్లకు రు. 50 చొప్పున హైదరాబాద్ ప్రభుత్వం స్థిరీకరించినది.

ప్రాథమిక పాఠశాలలకు మెట్రిక్యులేట్లనుగాని, శిక్షితులైన మెట్రిక్యులేట్లనుగాని నియమించాలని ప్రభుత్వం నిశ్చయించి ఉంది.

అక్టోబరు 1 నుండి యీ కొత్త వేతనాలు ఇవ్వబడుతాయి.

ఈవిధంగా అయ్యే అదనపు ఖర్చులో సగం కేంద్రం భరిస్తుంది

గ్రామీణ సంక్షేమ పథకాలు

వివిధ రాష్ట్రాలకు కేటాయింపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

ద్వితీయ ప్రణాళికక్రింద కేంద్ర సాంఘిక సంక్షేమ మండలివారు మంజూరుచేసే గ్రామీణ సంక్షేమ పథకాలు కొత్తరాష్ట్రాలకు ఈ విధంగా పంపకం అవుతాయి.

ఆంధ్ర ప్రదేశ్ 80, అస్సాం 68, బీహారు 72, బొంబాయి 176, కేరళ 20, మధ్యప్రదేశ్ 160, మద్రాసు 52, మైసూరు 88, ఒరిస్సా 52, పంజాబు 84, రాజస్థాన్ 104, ఉత్తర ప్రదేశ్ 204, పశ్చిమ బెంగాలు 68, జమ్ము- కాశ్మీర్ 32, హిమాచల్ ప్రదేశ్ 20, ఢిల్లీ, మణిపూర్, త్రిపుర, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షదీవులు, మినికాయ్ దీవులు, చెరిసాలుగల జిల్లాలకు నాలుగుచొప్పున మొత్తం 1,308 ప్రాజెక్టులు అమలు జరుపబడతాయి- 25 గ్రామాలకు కలిపి ఒక్కొక్క ప్రాజెక్టు ఏర్పాటుచేయబడుతుంది- ఈ పథకాలలో లోగడ ప్రారంభించబడిన పథకాలు కూడా చేరి ఉన్నాయి.

---

136 గంటల నిర్విరామ సైకిలింగ్

99 గంటల తర్వాత ఆనంద రావుచే ప్రయత్న విరమణ

హైదరాబాద్, అక్టోబర్ 27

136 గంటలు నిర్విరామంగా సైకిలును తొక్కడానికి సంగరూరుకు చెందిన ఆనందరావు చేస్తున్న రెండవ ప్రయత్నం గూడా ఇక్కడ విఫలమైనది.

99 గంటలు సైకిల్‌తొక్కిన తర్వాత నేటిఉదయం 8-53 నిముషాలకు ఇతను తన ఉద్యమాన్ని విరమించుకొన్నారు. ఇంతకు క్రితం ఇతను 101 గంటలుసైకిల్‌తొక్కి ఉండెను ఇతను స్వయంగానే తనప్రయత్నాన్ని మానుకొన్నారు - బాలాపలసిపోయినటుల తెలిపారు- వెంటనే ఈతన్ని పోలీసువారు ఉస్మానియా ఆస్పత్రికి తీసుకొనివెళ్ళారు-

రాత్రి 2 గంటలవరకు ఇతని ఆరోగ్యస్థితి బాగా ఉండెను. ఇక్కడ ఒక్టరీ మైదానంలో నేటిఉన్న వేలాది ప్రేక్షకులకు ఈతన నిర్ణయంనిరుత్సాహాన్ని కలిగించినది-

నూతన పంజాబ్ ప్రభుత్వం

నవంబర్ 1 న గవర్నర్ మంత్రిమండలి ప్రమాణ స్వీకారం

చండీఘర్, అక్టోబర్ 27

నూతన పంజాబ్ రాష్ట్ర గవర్నర్ సి-డి- ఎస్- సింగ్ మరియు సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నాయకత్వాన నూతనమంత్రివర్గం నవంబర్ ఒకటవ తేదీన ప్రమాణస్వీకారాన్ని చేస్తాయి.

నమైక్య పరచబడిన నూతన హైకోర్టు జడ్జీలుగూడా ఈ రోజే ప్రమాణస్వీకారం చేస్తారు- నవంబర్ 6 వ తేదీన నూతన పంజాబ్ శాసనసభా సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తారు.

జమూ-కాశ్మీర్ రాజ్యాంగం

రాష్ట్ర జీవనంలో క్రొత్త జీవితాన్ని ప్రవేశపెట్టగలదని బక్షి

శ్రీనగర్, అక్టో 27

జమ్ము- కాశ్మీర్ మహారాజు రాజ్యాంగానికి ఇరవై రోజులలోగా కుదిరాయి ఇవ్వబడి రాజ్యాంగ నిర్మాణసభచే ఆమోదించబడగలదని అనాటినుండి రాష్ట్ర సాంఘిక ఆర్థిక రాజకీయాలు క్రొత్తజీవాన్ని పోసుకొనగలవని జమ్ము- కాశ్మీర్ ముఖ్యమంత్రి బక్షి గులాం మహ్మద్ అన్నారు.

ఉపాధ్యాయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ రాజ్యాంగ ఆశయాలను విద్యార్థులకు తెలుపాలని వారు సినలయిన జీవితంలో ప్రవేశించినప్పుడు వారి హక్కులు విధులను జాతీయ జీవితంలో నిర్వహించవలసిన పాత్రను సరిగా గ్రహించగలరని బక్షి అన్నారు.

వీరికి ముందుగా విద్యామంత్రి గులామ్‌మహమ్మద్ సాదిక్ ఈ సమావేశంలో ప్రసంగించారు. ఏడు సంవత్సరాలనుండి పథ్నాలుగు సంవత్సరాల లోపు బాలబాలిక లందరూ జమ్ము-కాశ్మీర్ రాష్ట్రంలో విద్యను పొందుతున్నారని రెండవ పంచవర్ష ప్రణాళికాంతానికి ఈ రాష్ట్రంలో నాలుగువేల ప్రాథమిక పాఠశాలలుండగలవని కొద్ది సంవత్సరాలలోగా ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్బంధం చేయగలిగే శక్తియుక్తం కాగలదని అన్నారు.

ఈజిప్టు పై ఫ్రెంచి ప్రభుత్వ ఫిర్యాదు

అల్జీరియాకు ఆయుధాల సరఫరా చేస్తున్నదని

న్యూయార్క్, అక్టో 27

అల్జీరియా తిరుగుబాటుదారులకు ఈజిప్టు ఆయుధాల సహాయం చేయడం ఫ్రాన్సు అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొన్నటులు భావించవచ్చునని ఫ్రెంచి ప్రభుత్వం భద్రతా మండలికి ఫిర్యాదు చేసినది.

ఈనెల 16వ తేదీన ఫ్రెంచి అధికారులు అల్జీరియాకు వెళ్ళుతున్న నౌకను సోదాచేయగా అందు రెండు మూడు ఆయుధాలు కనిపించాయి. అవి ఈజిప్టునుండి తేలబడుతున్న వేనని అనుమానించబడుతున్నది. ఈ నౌక పేరు అథోస్.

చెరకు ఉత్పత్తిదారుల ఇబ్బందులు

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రికి మెమొరాండం

బోథన్, అక్టో 27

చెరకు ఉత్పత్తిదారుల పంచాయత్ కక్షాన ఒక ప్రతినిధివర్గం జి. రామారావు ఎం.ఎల్.ఎ నాయకత్వాన కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి అజిత్‌ప్రసాద్ జైన్‌ను కలసి చెరకు ఉత్పత్తిదారుల వివిధ ఇబ్బందులను వివరించే ఒక మెమొరాండాన్ని సమర్పించుకొన్నది.

చెరకు సరఫరా బిల్లులకు డబ్బు చెల్లింపు, కాంట్రాక్టు అడ్వాన్సు చెల్లింపు 1954-55 మరియు 55-56 బోనసు, కోటా విభాజనము, జాతీయీకరణ మున్నగు అంశాలు ఈ మెమొరాండంలో ప్రస్తావింప బడినవి. చెరకు పరిశ్రమను జాతీయం చేయాలని గూడా కోరబడినది- ఇందుకు వీలులేకపోతే నిజాం సుగర్ ఫ్యాక్టరీ వ్యవహారాల పరిశీలనకు ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని లేదా ఒక కంట్రోలర్ నైనా నియమించాలని అభ్యర్థింప బడినది.

శ్రీ జైన్ మెమొరాండం లోని అంశాలన్నింటిని సానుభూతిపూర్వకంగా విని అందు ఎకరాలు లేక అంతకన్నా తక్కువ చెరకు సేద్యం చేసేవారినుండి చెరకుకొనుటను ఫ్యాక్టరీ నేరుగా కొనాలని కోటాపద్ధతి అయిదు కన్నా ఎక్కువ ఎకరాల సేద్యం చేసేవారికి లాభకరంగా ఉండగలదని అంగీకరించారు. చెరకు ఉత్పత్తిదారులకు 1954-55 సంవత్సరపు బోనసు ఇంతవరకు ఇవ్వబడలేదనగా అందుకు శ్రీ జైన్ ఆశ్చర్యాన్ని వ్యక్తంచేశారు. ఒక నెల లోగా ఈ బోనసు ఇవ్వబడవలెనని కోరినారు. చెరకు సరఫరా బిల్లుల గూర్చి చెరకు అందచేయబడిన 15 రోజులలోగా 25 శాతము మిగతాభాగము 15 రోజుల లోగా చెల్లించాలని ఆదేశించారు. ఎకరానికి రు. 200 చొప్పున చెరకు ఉత్పత్తిదారులకు కాంట్రాక్టు అడ్వాన్సు ఇవ్వాలని గూడ అంగీకరించారు.

ఢిల్లీనుండి శ్రీసంజీవ రెడ్డి రాక

విమానాశ్రయం వద్ద స్వాగతం

హైదరాబాద్, అక్టో 27

ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిత ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి న్యూఢిల్లీనుండి తిరిగివచ్చిన సందర్భంలో నేటి ఉదయం బేగంపేట విమానాశ్రయంలో బ్రహ్మాండమయిన స్వాగతం యివ్వబడింది.

సంజీవరెడ్డితోబాటు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణ రాజుగారు గూడా ఉన్నారు.

విమానాశ్రయం వద్ద వీరికి కేరళ గవర్నరు కాబోతున్న శ్రీ రామకృష్ణారావుగారు హైదరాబాదు మంత్రి బిందూ, హయిద్రాబాద్ పి. సి. సి. అధ్యక్షులు జె. వి. నరసింగరావు జనార్దనరావు దేశాయ్ ఎం- పి- వి. రాజ మాజీముఖ్యమంత్రి సికిందార్ జాదు మేయరు ముకుందరావు మంత్రులు, ఉపమంత్రులు, ఎం. పి- లు, ఎం. ఎల్. ఏ. లు స్వాగతము యిచ్చారు. విమానాశ్రయం నుండి లేక్‌వ్యూగెస్టు హౌసుకువెళ్ళారు. నేటి రాత్రి కర్నూలుకు వెళ్ళి 30వ తేదీ రాత్రి హయిద్రాబాదుకురాగలరు.

పూ[illegible] చక్రవ[illegible]

విమానాశ్రయంలో గవర్నర్ తదితర ప్రముఖులచే వీడ్కోలు

బొంబాయి, అక్టోబర్ 27

ఇథోపియా చక్రవర్తి హైలెసెలాసి అధ్యక్షుని విమానం కాజబాంక్‌లో నేటి ఉదయం 9-25 నిముషాలకు పూనాకు బయలుదేరారు.

ఇథోపియా చక్రవర్తిని సాగనంపుటకు బొంబాయి గవర్నర్ విమానాశ్రయానికి వచ్చారు- భారత నౌకాదళ దళం ఒకటి సైనిక వందనాన్ని సమర్పించినది. ముఖ్యమంత్రి మురార్జీదేశాయి తన మంత్రి వర్గ సభ్యులను చక్రవర్తికి పరిచయంచేశారు- బొంబాయి పరిషత్ లక్ష్మీదాస్ సింగ్ బొంబాయి మేయర్ ఎస్-ఎ- ఖాదర్, బి-పి-సి-సి- అధ్యక్షులు ఎస్-కె- పాటిల్ ఇతరసైనిక పౌర అధికారులు విమానాశ్రయానికివచ్చి చక్రవర్తిని సాగనంపారు.

ముఖ్యమంత్రి మురార్జీదేశాయి, ఇథోపియా చక్రవర్తి గౌరవార్థం బొంబాయి నగరంలో జరిగిన వివిధ కార్యక్రమాల సందర్భంలో తీయబడిన 50ఫొటోల ఆల్బమ్‌ను బహూకరించారు.

ప్రజలకు శుభ వార్త

సమస్త నేత్ర రోగములకు అనగా కండ్లు ఎఱుపు, మంట, నీరుకారుట, పువ్వు, దూఱము లేక దగ్గరచూపు తగ్గుట మొ॥ వ్యాధులకు హైదరాబాదు స్టేటు ప్రఖ్యాత కంటివైద్యులు డా॥ లుఖ్మాన్‌గారిని ఇప్పుడు వారి నూతన ప్రదర[illegible] జనతా ఆప్టీషియన్[illegible] సంప్రతింపుడు. 3[illegible] దీనికి మే 1 వ [illegible] హైద్రాబాదు ప్ర[illegible] గా॥ వైద్య, ఆరోగ్య మంత్రి గారిచే ప్రా[illegible] వము చేయబడెను. విలాసము జ్ఞాపకొనుడు.

హైద్రాబాదు

జనతా ఆప్టీ[illegible]

ఇక్కడ

డాక్టర్ లుఖ్మాన్‌గారు ప్రత్యేకించి పరీక్షించెదరు.

(మురళీధర్ బాగ్ సమీపమున న్యూ వసంత్ విహార్ ఎదుట)

నిజాంపాహీరోడ్,

హైద్రాబాద్-(ద)

నోటు:- మా ప్రదర్శనశాలకు వచ్చునప్పుడు డాక్టరు లుఖ్మాన్ అనుబోర్డును చూచిరాగలరు.

నేడు సా॥ 3-45 గం॥ కు

ఫతేమైదాన్ కు వెళ్ళండి

ది ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషల్ వర్కు హైద్రాబాద్.

అనుమతిన నిర్వహింపబడిన

రేడియం ఇన్‌స్టిట్యూట్, కేన్సర్ హాస్పిటల్

సహాయార్థమున

గ్రాండ్ రాఫిల్ యొక్క డ్రా సందర్శించండి.

కుష్ఠు, బొల్లి
మేహపొడ, దద్దులకు గ్యారంటీ చికిత్స
క్యాటలాగు
బి.వి.రెడ్డి అండ్ కో రిజిష్టర్డ్, సలహా
"భాస్కరాశ్రమము" ఉచితం.
హెడ్ ఆఫీసు: గోపాలపురం తూ॥ గో॥ జిల్లా.
బ్రాంచి: గాంధీనగర్, బెజవాడ.

MASTHANA DURBAR BATHI
AWARDED GOLD MEDALS FAMOUS ALL OVER INDIA

మీ యిల్లు అంతా కాశీపురుల సుఖ నవ కాపాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
మీ మనస్సు ఆనందం కావాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
సూర్ ఐ. ఆగర్ బత్తి వర్క్సు సికింద్రాబాద్.

మొదట ...

మనకు ప్రధమముగా

కావలసినది

ఉక్కు

రెండవ పంచవర్ష ప్రణాళికయందు, ఇనుము, ఉక్కుల పరిశ్రమ వృద్ధికి ప్రధమస్థానము ఇవ్వబడినది — ఒక్కొక్కటి పదిలక్షల ఇన్‌గాట్ టన్నుల శక్తి పరిమాణముగల మూడు క్రొత్తప్లాంటులు స్థాపించబడును, అమలునందున్న ప్లాంటుల శక్తి పరిమాణముకూడా హెచ్చింపబడును, అనగా 1961 నాటికి, భారతదేశపు ఇనుము, ఉక్కుల శక్తి పరిమాణము ప్రస్తుత సంఖ్యకన్న మూడు రెట్లు అధికమగును ... 13 లక్షలటన్నులనుండి 45 లక్షలటన్నులవరకు అధికమగును. ఈ దేశమందు నిర్మించబడు పారిశ్రామిక యంత్రముల విలువ ఐదారు రెట్లు హెచ్చునని ఆశించబడినది. నూనెసందర్భంలో ఈ అభివృద్ధి అంటే ఏమనగా, ముడిపదార్థముల సరఫరా కొరకు ఎక్కువ ప్యూయెల్సున్ను, లూబ్రికెంట్లున్ను ... వరిగ్గా నిర్మాణకార్యముల నిమిత్తం ఎక్కువ కటింగ్ మరియు క్వెంచింగ్ నూనెలు ... అనేక క్రొత్త యంత్రముల పరిపోషణ నడకలకొరకు ఎక్కువ గ్రీసులు, లూబ్రికేటింగ్ నూనెలు మరియు సాంకేతిక సర్వీస్, నూనె చక్రములు తిరుగుచుండునట్లు చేయుటయేగాక ... అది మొదట చక్రముల నిర్మాణమందు కూడ సహకరించును. మరియు నూనె అవసరమైన చోట్లంతా — బర్మా-షెల్‌వారి నూనెలు చూచుదురు.

బర్మా-షెల్...
భారతదేశ జీవితమందు భాగమైయున్నది

★వారఫలములు★

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

28-10-1956 ఆదివారమునుంచి 3-11-56 శనివారము వరకు.

గ్రహగతి: వృషభములో కేతువు-సింహములో 28 వరకుగురుడు, కన్యలో శుక్రుడు- 28 నుంచి గురుడు తులలో రవి, బుధులు- వృశ్చికములో శని, రాహువులు- కుంభములోకుజుడు- కర్కాటక, సింహ, కన్యా, తులారాసులలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:
అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము అనారోగ్యముతో ప్రారంభమయి లాభములో అంతమవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త- వ్యసనము, క్లేశము సంభవించుతవి- ప్రమాదము, దుఃఖము సంప్రాప్తమవుతవి- ఇట్లుండ్లా కార్యజయము ఒకగూడుతుంది. 28 వరకు సంపద 29 నుంచి ప్రబలదుఃఖము 2,3 తేదీలుమంచివి. అశ్విని- నూతనకార్యారంభము 29 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ 3 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛాహారము. భరణి- యత్నీకృత కార్యసాధనము 30 ఇష్టమిత్రగోష్ఠి కార్యాలోచనము 3 బంధుదర్శనము అన్యస్థలనివాసము- కృత్తిక- 2 వరకు ఆకస్మిక ధనవ్యయము 3 నుంచి స్వాధికారాభివృద్ధి 30 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము.

వృషభం:
కృత్తిక 2,3, 4 పాదములు,
రోహిణి, మృగశిర 1,2 పా.

ఈవారము లాభంతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది సుఖప్రదమైనకాలము ఆభరణ ప్రాప్తియుంటుంది. శత్రువులు నశించిపోతారు కాని దంగులు, ధననాశము భయాందోళనలు ఉండగలవు 28 వరకు వ్యయము 29 నుంచి సంపద్యోగము 2,3 తేదీలు మంచివి. రోహిణి- 2 వరకు విచిత్రవస్తులాభం 3 నుంచి పరిస్థితులుమారుట. 31ఇష్టమిత్రగోష్ఠి నీదకార్యప్రీతి. మృగశిర- నీదజనస్నేహము 31 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ.

మిధునం:
మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర,
పునర్వసు 1,2,3 పా.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి నష్టముతో అంతమవుతుంది, శుభప్రదమయిన కాలము సుఖము ఇనుమడించియుంటుంది- కాని వ్యయము ఎడతెగకుండా ఉంటుంది. దరిద్రదశ, క్లేశము, చిత్తచాంచల్యము సంభవించగలవు 28 వరకు ఆపద 29 నుంచి దుఃఖాశ్రువులు 28,29 తేదీలుమంచివి. ఆర్ద్ర- ఇష్టబాంధవప్రవణము 28 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము 1 ఇష్టమిత్రగోష్ఠి ప్రయాణతోందరి. పునర్వసు- 2 వరకు నాటకాది చిత్రవిచిత్రముల యందు ఆసక్తి 3 నుంచి అప్రియ వార్తాశ్రవణం 28 బంధుదర్శనము ధననిక్కచ్చి ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్త్రప్రాప్తి 1 బంధుదర్శనము దూర వార్తాశ్రవణము.

కర్కాటకము:
పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము సుఖముతో ప్రారంభమయి అనారోగ్యముతో అంతమవుతుంది. శుభప్రదమయిన కాలము. సుఖము ద్విగుణీకృతంగా ఉంటుంది. కాని హాని, భయము, లోకుల చూపులో చిన్నతనము జనపీడలుంటవి 28 వరకు లాభము 29 నుంచి ఆపద 31 తేదీ మంచిది. పుష్యమి- 2 వరకు యత్నీకృత కార్యదీక్ష 3 నుంచి రాజకీయ వ్యవహారాటంకం 28 బంధుదర్శనము కాలాతిక్రమణ భోజనము. 29 ఇష్టమిత్రగోష్ఠి కామచింత 2 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీసల్లాపము. ఆశ్లేష- 2 వరకు వ్యాపారాది ఉద్యోగమూలక కార్యానుకూలత 3 నుంచి నూతనవ్యాపార ప్రయత్నము. 29 బంధుదర్శనము మధురపదార్థభక్షణము ఇష్టమిత్రగోష్ఠి సాహసకార్యాదరణము. 2 ఇష్టమిత్రగోష్ఠి వినోదక్రీడాసక్తి.

సింహం:
మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది అదృష్టప్రదమైనకాలము సంపద్యోగము కొనసాగుతుంది. కాని వ్యయము కూడా విడువదు. కలహములు తరుచుగాఉంటవి. ఆరోగ్యంజాగరూకత 28 వరకు త్రిప్పట 29 నుంచి లాభం 2,3 తేదీలుమంచివి. బంధుబంధుల్యాణాదివిభవము 29 బంధుదర్శనం సుఖభోజనం 3 ఇష్టమిత్రగోష్ఠి శుభవార్తలనువినుట. పుబ్బ- సజ్జనదర్శనస్నేహములు 30 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహం 3 బంధుదర్శనము ధనలాభము. ఉత్తర- 2 వరకు వంచకులైనమిత్రులవల్ల మోసము. 3 నుంచి విచిత్ర కార్యదర్శనం 30 బంధుదర్శనం అధికవ్యయము.

కన్య:
ఉత్తర 2, 3,4 పా.
హస్త, చిత్త, 1, 2 పా.

ఈవారం ప్రమోదముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. ఆరోగ్యము మేలుగాఉంటుంది. లాభము ఇనుమడించి యుంటుంది- సుఖము ఎడతెగకుండా ఉంటుంది. సంతత్పదమైన కాలము, కాని కలహము భయము సంభవించుతవి. 28 వరకు దుఃఖము 29 నుంచి త్రిప్పట. 31 వ తేదీ మంచిది. హస్త- 2 వరకు కించిద్ధనలాభము, 3 నుంచి అధికవ్యయము. 31 ఇష్టమిత్రగోష్ఠి అమితాహారభక్షణము. చిత్త-అకారణ కలహము. 31 బంధుదర్శనము నష్టద్రవ్యలాభము.

తుల:
చిత్త 3,4 పా, స్వాతి,
విశాఖ 1, 2, 3 పా.

ఈవారము లాభముతో ప్రారంభమయి సుఖాంతమవుతుంది. విశ్వర్యప్రదమైనకాలము. కాని స్థానచలన లక్షణములు, నిర్బంధపరిస్థితి ఏర్పడుతవి. కలహము, ఎత్తుకు పైఎత్తునేయుట ప్రబలమైన కీడు సంభవించగలవు- 28 వరకు లాభము 29 నుంచి దుఃఖము, 28, 2, 3 తేదీలు మంచివి. స్వాతి-2 వరకు ధనవిషయమై ప్రయత్నము, 3 నుంచి కించిద్ధనలాభము. 28 ఇష్టమిత్రగోష్ఠి భూకార్య ప్రయత్నము, 1 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీవివాద విశాఖ-2 వరకు కళ్యాణాది విభవ సందర్శనము 3 నుంచి మనస్సుకు అధైర్యము, 28 బంధుదర్శనము ధన వ్యవహారములో ఆలోచన ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలనువినుట 1 బంధుదర్శనము మృదుమధుర పదార్థ భక్షణము.

వృశ్చికం:
విశాఖ 4 వ పా, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోషప్రదమైనకాలము. కాని ఆరోగ్యముజాగ్రత్తగాలేదు. భయాందోళనలు సంభవించుతవి. ఆపద, శత్రుభయము, వ్యయము సంప్రాప్తమవుతవి. 28 వరకు నష్టము 29 నుంచి లాభము, 29, 30 తేదీలు మంచివి. అనూరాధ- 2 వరకు నూతనకార్యారంభము, 3 నుంచి భూసంబంధ వ్యవహారములు- 28 బంధుదర్శనము ధనవిషయమై ప్రయత్నము. 29 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష, 2 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము- జ్యేష్ఠ-మిత్రజనవశ కార్యానుకూల్యము, 29 బంధుదర్శనము ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి ఉష్ణముతోక జ్వరపీడ 2 ఇష్టమిత్రగోష్ఠి శ్రీ విలాసము.

ధనుస్సు:
మూల, పూర్వాషాఢ,
ఉత్తరాషాఢ 1 పా.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి ప్రమోదముతో అంతమవుతుంది. లాభప్రదమైనకాలము. ఆరోగ్యము బాగుగాఉంటుంది. కాని హాని, అవమానము, శోకము సంప్రాప్తమవుతవి 28వరకు సంతాన శ్రేయస్సు 29 నుంచి ధననాశము 31, 1 తేదీలు మంచివి, మూల-విలువగలవస్త్రభూషణముల ధరించుట, 29 బంధుదర్శనం సత్పురుష సహవాసము ఇష్టమిత్రగోష్ఠి వినోద క్రీడాసక్తి, పూర్వాషాఢ- 2 వరకు మిత్రజన సల్లాపము 3 నుంచి మిత్రజన సహాయము. 30 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యసహాయము. 3 బంధుదర్శనము మానపోల్లాసము. ఉత్తరాషాఢ- 2 వరకు నీదజనస్నేహము 3 నుంచి శాస్త్రగోష్ఠి 30 బంధుదర్శనము కృషి విషయమై ఆలోచన-

మకరం:
ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.

ఈవారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. శత్రువులు నశించిపోతారు, కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. ధనలాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. స్త్రీలాభము ఏనగూడుతుంది. కాని క్లేశము ఎడతెగని వ్యయము ఉంటవి. 28 వరకు హాని 29 నుంచి సంతాన శ్రేయస్సు. 2, 3 తేదీలు మంచివి. శ్రవణం-2 వరకు బంధుస్నేహ సహాయములు 3 నుంచి దూర బంధుదర్శనము- 31 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము ధనిష్ఠ-2 వరకు యత్నీకృత కార్య ఆలస్యము. 3 నుంచి తలచిన కార్యభంగము- 31 బంధుదర్శనము చంచలమనస్సు-

కుంభం:
ధనిష్ఠ 3, 4 పా, శతభిషం,
పూర్వాభాద్ర 1,2,3 పా.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది- వైరము, భీతి, కార్య విఘ్నము, ఖేదము, దరిద్రదశ, హాని సంప్రాప్తమవుతవి. 28 వరకు ఆరోగ్యము 29 నుంచి ఇనుమడించిన కీడు. ఈరాశికి ఒక గ్రహము కూడా బాగాలేదు, 28, 29 తేదీలు మంచివి- శతభిషం- 2 వరకు రాజకీయ వ్యవహారాటంకం 3 నుంచి ఈప్సిత కార్య విఘ్నము, 28 ఇష్టమిత్రగోష్ఠి కార్యవైకల్యము- 1 ఇష్టమిత్రగోష్ఠి దవలత్వము- పూర్వాభాద్ర- 2 వరకు రాజకీయ వ్యవహార జయము 3 నుంచి రాజకీయ వ్యవహార భీతి. 28 బంధుదర్శనము నిర్హేతుక శత్రుత్వము. ఇష్టమిత్రగోష్ఠి అకాలభోజనము, 1బంధుదర్శనము ప్రయాణము-

మీనం:
పూర్వాభాద్ర 4 వ పా,
ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము నష్టముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది- సంతోష ప్రదమైన కాలము సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది కాని కుటుంబ పీడ, క్లేశము, ద్విగుణీకృత సంతాపము, అనారోగ్యము సంభవించుతవి. 28 వరకు దుఃఖము 29 నుంచి ఆరోగ్యము. 29,30, 31తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర- 2 వరకు నష్ట ధనప్రాప్తి 3 నుంచి ధనవిషయమై ప్రయత్నము. 28 బంధుదర్శనము రాజవార్తా ప్రసంగము. 29 ఇష్టమిత్రగోష్ఠి తొందరపనులు 2 ఇష్టమిత్రగోష్ఠి నిర్మల మనస్సు. రేవతి 2 వరకు సుఖ సుఖులు మైత్రి 3 నుంచి నజ్జక సహవాసము 29 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి మనః శాంతిన్యము. 2 ఇష్టమిత్రగోష్ఠి కేలీలోలత్వము.

తిరువాన్కూర్ యూనివర్సిటీ
ఛాన్సెలరీ పదవి

త్రివేంద్రం, అక్టోబరు 26

నవంబరు 1 నుండి తిరువాంకూర్ రాజప్రముఖ పదవి ఉండదు కనుక ప్రస్తుత రాజప్రముఖ తిరువాన్కూర్ విశ్వవిద్యాలయం ఛాన్సెలర్ పదవికి నవంబరు 1నుండి రాజీనామా చేస్తున్నారు

10 వ సంయుక్త వారము.
మోహన్ సేగల్ వారి
'న్యూఢిల్లీ'



డా॥ వైజయంతిమాల,
కిషోర్ కుమార్.
నజీర్ హుసేన్.
సంగీతము:-
శంకర్ జైకిషన్.
దర్శకత్వము:-
మోహన్ సేగల్.
లిబర్టీ
హైద్రాబాద్.
రాయల్
హైద్రాబాద్.
నేడు 3 ఆటలు:
3-30, 6-30, 9-30 గం॥
శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్-
(Trupix)

6 వ సంయుక్త వారము
ఏ.వి.యమ్. వారి
"చోరి చోరి"

తా॥ నర్గిస్, రాజ్‌కపూర్,
భగవాన్, గోప్, ప్రాణ్,
జానీవాకర్, రాజ్‌మెహర్,
ప్రభాత్
హైద్రాబాద్.
అజంతా
సికింద్రాబాద్:
నేడు 3 ఆటలు:-
3-30, 6-30, 9-30 గం॥
కర్ణాటక ఫిల్మ్స్ రిలీజ్.
Trupix

భారతదేశము యొక్క ప్రఖ్యాతిచెంది
ఉపయుక్తమైన ఔషధము.
జిందాతిలిస్మాత్
భారతదేశమంతటా రిజిస్టర్ అయి
రసాయనికముగా విభజింప [ఎనలైజ్]
చేయబడినది.
ఈ క్రింది వాటికి సరియైన చికిత్స:
తలనొప్పి- దగ్గు- జలుబు- కొరిజా-
కడుపునొప్పి- ఫ్లేగ్- కలరా-
గ్రహిణి- తేలుకాటు.
ఇంకా ఇతర శరీర నొప్పులకు
మీ వద్ద ఒకసీసా ఉంటే
డాక్టరు ఎల్లప్పుడూ మీ వద్ద ఉన్నట్లే.
ప్రతిచోట అమ్మబడును. రు. 1/8; 0-12-0; 0-6-0
U. T. P.

దీపావళి కొఱకు నవీన ఆకర్షణలు
ఉలెన్ సూటింగులు, షార్ట్ స్కిన్స్
సిల్కు షర్టింగులు & రాయన్ దుస్తులలో
వేలాది రకముల అసమానస్టాకుగలదు.
ఆర్. పెన్‌టోజి.
హైక్లాస్ ఉలెన్ & సిల్కులకు
ప్రఖ్యాత కేంద్రము.
(A. A.) పత్తర్‌గట్టి ఫోన్. 4769 హైద్రాబాద్.

7 వ వారము
నవకేతన్ వారి 'ఘన్‌తూఫ్'
తారాగణం:- దేవానంద్, శీలారమణి, కుమ్ కుమ్.
అశోక్ హైద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Trupix) జగత్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
దేశాయ్ ఫిలిమ్స్
"ఆలంఆర"
తాజ్ మహల్ మల్లేపల్లి Trupix. క్రిష్ణా హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్.
గిరీష్ చిత్రా విడుదల.

6 వ వారము
రాజ్ కపూర్ వారి
"జాగ్‌తే రహో"
దిల్‌షాద్ హైద్రాబాద్.
(Cjma) నవయుగ రిలీజ్.

6 వ మహత్తర వారము

మహత్తర ఆకరక సాంఘిక చిత్రము
చూచి ఆనందించండి.
కుటుంబములకు ఉత్తమ చిత్రము
నగరమున గలదు.
ఆనందా వారి
'మేలుకొలుపు'
(తెలుగు)
తారాగణం: జమున, జి.వరలక్ష్మి, శ్రీరాం, సి.యస్.ఆర్, రమణారెడ్డి, కుటుబరావు.
సాగర్ హైద్రాబాద్. ప్యారమౌంటు సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 2-30, 6-30, 9-30 గం॥
Trupix ఫ్రియా రిలీజ్.

29 సోమవారము నుండి 1 వ తేది గురువారము వరకు

తగ్గింపు రేట్లపై సా॥ 2-30 గం॥లకు ప్రత్యేక మ్యాటినీలు.

శోభనాచల వారి

"పల్లెటూరి పిల్ల"

(తెలుగు)

కా॥ అంజలి, నాగేశ్వర్రావు, ఎస్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కనకం, కాంచనస్వామి.

అశోక్ హైద్రాబాద్.

(Trupix)

31-10-56 నుండి గొప్ప విడుదల.

రామాయణ గాథ నుండి తీయబడిన పౌరాణిక చిత్రము.

ముక్తి ఫిలిమ్స్ వారి

"సతీ - నాగకన్య"

అంజలి, నాగేశ్వర్రావు, ఎస్. వి. రంగారావు, ఎస్. టి. రామారావు, త్రిపాఠి, బాబురాజి, కైలాస్ అండ్ మహీపాల్.

సంగీతము: ఎస్. ఎన్. త్రిపాఠి. దర్శకత్వము: బాబుభాయ్ మిస్త్రీ.

దిల్‌షాద్ హైద్రాబాదు. ??? సికింద్రాబాదు.

శ్యామ్‌సుందర్ పిక్చర్స్ విడుదల.

17 వ మహత్తర వారము.

గురుదత్ వారి 'సి- ఐ- డి'

తా॥ దేవానంద్, షకీల, వహీదారెహమాన్.

ప్యాలెస్ హైద్రాబాద్.

(Trupix) విజయ రిలీజ్.

ఆంధ్ర ప్రదేశ్ సంక్షేమ సాధన

అందర్ని కూడగట్టుకొని నడవాల్సిన బాధ్యత సంజీవరెడ్డి గారిపై గలదు

బందరు, 27-10-56

తూర్పు కృష్ణా జిల్లా కిసాన్ సమ్మేళనం అధ్యక్షులు శ్రీ యలమంచిలి శాస్త్రిరావు, ఈదినమవిజ్ఞప్తి చేయుచున్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభా కాంగ్రెస్ నాయకులుగా 21-10-56 వ తేదీన జరిగిన ఎన్నికలలో శ్రీనీలం సంజీవరెడ్డి గారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వారికి నా అభినందనలు.

ఈ ఎన్నిక పోటీలో కాంగ్రెసులోని ఇరువక్షాలకు చెందిన శాసన సభ్యులేమి, నాయకులేమి, గ్రామీణులేమి రాష్ట్రంలోని యావన్మంది కాంగ్రెసువాదు ఇదొక జీవన మరణ సమస్యగా అహర్నిశలు నిద్రాహారాలుమానినూడ తమకను వర్గాయకుని విజయానికై పనిచేశారు. ఇంత ఉద్ధృతంగా గత కాంగ్రెసుచరిత్రలో పోటీ జరిగి యుండలేదనే చెప్పవచ్చు.

ఇంక త్రీవ్ర కృషికి కాంగ్రెసులోని రెండువర్గాలు అధికారాన్ని చేపట్టాలన్నదే కారణం. గ్రామరాజకీయాలు మొదలుకొని రాష్ట్ర రాజకీయాల వరకు మూడి పెట్టబడి యున్నది-

ఎన్నిక అనేది ముగ్గురు ఆంధ్రుల భూతల స్వర్గంగా తయారు గావలయే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టియం దుంచుకొని జాతిపిత మహాత్మా గాంధీజీ, భారత ప్రియతమ నాయకుడు జవహరులాల్ నెహ్రూ అడుగు జాడల ననుగమించుచూ రాష్ట్ర భావి భాగ్యోదయాన్ని విజయవంతంగా సాధించుకొనుటకే భావాన్ని ఆంధ్రప్రదేశ్ లోని ముగ్గురు ప్రజలు జ్ఞాపకముంచుకోవాలి.

విగ్రోపుక చెందినవ్యక్తి నాయకుడుగా ఎన్నుకోబడ్డా విధిగా ఆ కాంగ్రెసు నాయకత్వాన్ని బలపర్చుకోవాలి. ఒకమూలా అధికారంలోకి వచ్చిందిగదా యని ఆ మూలాన వారిని అసహ్యించుకోరాదు. అలాగే అధికారానికి వచ్చిన మూలవారు అధికారంలో లేనివారిని అణదిపేయాలనే దుశ్చింత పనికిరాదు. ఈ విధానం ఆదరించబడకపోవుట వల్లనే గతంలో కాంగ్రెసు ప్రతిష్ఠ దెబ్బతిని పోవడం జరిగింది- కాంగ్రెసులోని ఇరు పక్షాలు ఓటమి గెలుపులకు వాడి కుండలుగా భావించి భాయీ భాయీలుగా మసగలగాలి. రెండవ పంచవర్ష ప్రణాళికలో తలపెట్టిన అభివృద్ధికర పథకాలను ఏక దీక్షతో కృషినల్పి ముగ్గురు ప్రజల జీవన ప్రమాణాభివృద్ధిని అత్యున్నత స్థాయికి గొంపోవాలి.

అందుకు తగు కృషి చేయవలసింది ప్రస్తుతం శ్రీ సంజీవరెడ్డిగారే. పరస్పర కలహించుకొనే అవకాశాలకు తావీయరాదు- ప్రజల విశ్వాసాల ద్వారా అందర్ని కూడగట్టుకొని పక్షాన్యత్యలకుగూడ కొన్ని బాధ్యతల నప్పగించి ఒక టీముగా పనిచేయుటకు అవకాశం గలుగజేయుకపోతే విశ్వాసం చెదరి ఎవరికివారే యమునాతీరే అయి పోతారు- ఈ విషయాన్ని శ్రీ సంజీవరెడ్డి గారు అనుభవంలో చూచారు.

1951 వ సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా పోటీలో గెలుపొంది నృష్టించిన పరిస్థితులవల్ల కాంగ్రెసు ముక్కలు చక్కలై కాంగ్రెసు వ్యతిరేకులు బలపడి తిరిగి కొంత కాలానికి కాంగ్రెసు నాయకుడుగా యున్న ప్రభుత్వం పతనమై తిరిగి ఎన్నికలలో పోటీచేయవలసి వచ్చేసరికి అభ్యర్థులుగూడ దొరకని దుస్థితి కాంగ్రెసుకు పట్టిన సమయాన్ని గుర్తుంచుకోవాలి. కాంగ్రెసునుండి విడిపోయినవారు తిరిగి కలిసేవరకు గెలుపు భాగ్యమువలేదు.

భూసంస్కరణలకు విగ్రహయంగా అమలు వచ్చాలన్నా, ప్రస్తుతం కొనసాగుతున్న, చిన్న, పెద్ద, నదీలోయ ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తిగావాలన్నా, కాంగ్రెసులోని క్రొత్త కడిగిపేయాలన్నా లేక కాంగ్రెసు మధ్య క్రింది తరగతులవారికి అందుబాటులో యుండాలన్నా శ్రీ సంజీవరెడ్డిగారు ఉత్తమ రాజకీయ సాంప్రదాయాల పెలలో ఎటకు కృషిచేయాలి స్వాతంత్ర్యంకొరకు త్యాగాలుచేసి అనుపులస్థించిన దేశ భక్తుల లక్ష్యాన్ని సఫలపర్చాలి.

మూడా తత్వాన్ని విడనాడి ముగ్గురి ఆంధ్రుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విశాల దృక్పథంతో అందరి సహకార సద్భావాలను చూరగొని సమరసంగా ప్రభుత్వ రథాన్ని నడిపించాలి. ఏమాత్రం వొడుదొడుకు లేర్పడినా ముగ్గురాంధ్రుల భవిష్యత్తు దెబ్బతినడమే గాకుండా భారతదేశంలో పెద్ద రాష్ట్రములలో ఒకటయిన మన ఆంధ్ర ప్రదేశ్ ప్రతిష్ఠకు భంగము వచ్చును. సురాజ్యాన్ని సుస్థిరంచేయుటకు కృషి నల్పే మేధావులు, దేశ భక్తులు, రైతులు, కూలీలు యావన్మంది నాచ్చుకొందురు-

అందుచేత ఆంధ్ర ప్రదేశ్ శాసన సభా కాంగ్రెసు పార్టీలోని అన్ని వర్గాల వారికీ ముఖ్యంగా మీతో పోటీచేసిన వర్గం వారికి పరిపాలనా నిర్వహణలో తగు భాగ్యతనీయాలి. కాంగ్రెసు సంస్థలోగాని యండిలేక ప్రభుత్వ నిర్మాణంలోగాని యండి అందరికి సమానప్రతిపత్తియుండాలి. కాంగ్రెసులో ఏక మూలా పరిపాలన పాంథనీయంగాదు. పానకరం.

అందుచేతనే మన జాతీయ నాయకుల సలహా సంప్రతింపులతో గత ఎన్నికల అనంతరం శ్రీ కెలవాడ గోపాలరెడ్డిగారు ఆంధ్ర రాష్ట్ర శాసన సభా కాంగ్రెసు నాయకుడుగా ఎన్నికైనప్పుడు అన్ని వర్గాలవారికి మంత్రి వర్గంలో స్థానాలనిచ్చి కాంగ్రెసు పరిపాలనను ఒడుదుడుకులు లేకుండా నడుపుకొంటూ వచ్చారు. తనకు వ్యతిరేక సూత్రములను కొన్నవారికి మంచి మంచి పోర్టు ఫోలియోలనిచ్చారు మంత్రివర్గ వ్యవహారాల్లో ఎట్టి అల్లరి లేకుండా ప్రభుత్వ యంత్రాంగం సాఫీగా నడిచిపోయింది. ఇదే విధానాన్ని శ్రీ సంజీవరెడ్డిగారు గూడా అనుసరించి దేశ భవిష్యత్తే తన ధ్యేయంగా ప్రజాసేవకానికి అవకరణలో చూపెట్టాలి. కాంగ్రెసును పటిష్ఠం చేయాలి.

—

విశ్వరాజ్య సమితి దినోత్సవము

జనగాము, అక్టో 27

తేది 24-10-56 విశ్వరాజ్య సమితి దినవోత్సవము, ఆంధ్ర భాషాభి వర్ధిని ఉన్నత పాఠశాలలో సాయంత్రం 5-30 గం॥ కు జరుపబడినది.

ఈ సందర్భములో విర్పాటు గావించబడ్డ ప్రదర్శనమును శ్రీ జనగాము కాలూకా తహశీలుదారుగారు ప్రారంభించినారు. సభకు శ్రీ జనగాము మున్సిఫ్, మేజిస్ట్రేటుగారు అధ్యక్షత వహించినారు.

విశ్వరాజ్య సమితి అవతరణావశ్యకత, ముఖ్యోద్దేశము, ప్రాముఖ్యము, వివిధ దేశములు సమితిని ఎట్లు వినియోగించుకొనుచున్నవి అను హంశములపై పెక్కు మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు విపులముగ ఉపన్యాసములు ఇచ్చినారు.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

సోమవారం, అక్టోబరు 29

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ) 7-00 (శ. వా), 7-15 కార్యక్రమ వివరణ టి. సుశీలారాణి, 7-45 క. వా, 8-00 అ. వా, 8-15 హిం-వా, 8 30 ఎమ్. జె రావు: వీణ, 9 00 ప్రసార సమాప్తి.

మ॥ 12 30 సు ఎమ్ సంగీత్ (భ), 12-50 మ. వా, 1-00 రాగమంజరి (భ), 1.50 శె. వా, 2 00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 రాధా జె. సుజేర్: భజన్, 5 40 స్థానిక శ్రీగటనలు, 5-45 కర్ణాటక సంగీత పాఠం, 6 00 గీతావళి, 6-15 మహమ్మద్ ఖాన్: తబ్లా 6-30 గ్రామసీమ తెలంగాణాలోని జానపద గేయాలు ప్రసంగము గీతావళి వార్తలు, అభిప్రాయాలు బజారు ధరలు, వాతావరణము, 7-00 తె- వా, 7-15 గ్రామసీమవిడివిధి గీతావళి, 7-30 సంగీత సమ్మేళనము ద్వారం వెంకటస్వామి నాయుడు: వయోలిన్ (శ్రుదాస్‌నుండి రిలే), 8-30 విదేశాల్లో బౌద్ధం (ఢిల్లీ నుండి ఆంగ్ల ప్రసంగం రిలే), 8-50 చంద్రకాంత: భజన్, 9-00 అం-వా, 9-15 ఉ. వా, 9-30 ఎమ్ జె రావు: వీణ 10-30 ప్రసార సమాప్తి

సెంట్రల్ రైల్వే ట్రయిన్ నోటీస్

హైద్రాబాద్- బెజవాడ, పొస్టు ప్యాసింజర్ ట్రయిన్ 333/ఎ డౌన్ మరియు దక్షిణరైల్వే యొక్క బెజవాడ, విశాఖపట్నం, ప్యాసింజర్ ట్రయిన్ నం- 431 డౌన్‌ను హైద్రాబాద్ విశాఖపట్నం పొస్టు ప్యాసింజర్, ట్రయిన్ నెం. 101 గా మార్చి 1956 నవంబరు 1 వ తేదీనుండి పని చేయబెట్టబడును. అదేసమయమున దక్షిణరైల్వే బెజవాడ- విశాఖపట్నం ప్యాసింజర్ ట్రయిన్ నెం. 432 అప్ మరియు బెజవాడ- పూనా పొస్టుప్యాసింజర్ నెం. 330 అప్‌ను విశాఖపట్నం- హైద్రాబాదు ప్యాసింజర్ 102 అప్‌గా మార్చబడును. ఈ ప్యాసింజర్ హైద్రాబాదు పూనా మధ్యన 330 అప్‌గానే నడుచును.

333/ ఎ డౌన్ 31-10-56 తేది హైద్రాబాద్ నుండి బయలుదేరి విశాఖపట్నమువరకు, బెజవాడ నుండి విశాఖపట్నము వరకు 101 డౌన్‌గా నడుపబడును. దక్షిణరైల్వే 432 అప్ 1-11-1956 తేది బెజవాడకు గం॥ 22-40 వచ్చి బెజవాడ నుండి 102 అప్‌గా నడుపబడును. 101 డౌన్/102 అప్ బండ్లు ఈ క్రింద మార్చబడిన వేళలతో నడుచును.

101 డౌన్ గం॥ ని.	స్టేషనులు	102 అప్ గం॥ ని.
16-10	బ హైద్రాబాదు	
16-15	" కైరతాబాదు	
16-20	" హుస్సేన్‌సాగర్	
16-25	" జెమ్స్‌స్ట్రీట్	
16-35 / 16-55	చేరుట సికింద్రాబాదు	
17-41	బ ఘట్‌కేసర్	
18-00	" బీబీనగర్	
18-20	" భోనగిర్	
18-34	" రాయగిర్	
18-46	" వంగపల్లి	
19-04	" ఆలేరు	
19-49	" జనగాము	
20-09	" రఘునాథపల్లి	
20-30	" ఘనాపూర్	
21-00 / 21-20	చేరుట కాజీపేట్ బయలు	బ
21-39	బ వరంగల్	
22-11	" నెక్కొండ	
22-44	" మహబూబాబాదు	
23-10	" గార్ల	
23-45	" డోర్నకల్	
0-43	" ఖమ్మంమెయిన్-	బ॥ 1-58
1-19	" భోనకల్	1-14
1-40	" మధిర	" 0-47
2-03	" ఎలుపాలెం	" 0-26
3-00	" కొండపల్లి	" 23-35
3-30	చేరుట బెజవాడ	" 23-10

సికింద్రాబాదు
27-10-56.

కేంద్ర సర్వీసులకు పూనా యూనివర్సిటీలో శిక్షణ

పూనా, అక్టో 26

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ పోలీసు సర్వీసు, ఇండియన్ ఫా[illegible] కేంద్ర సర్వీసులకు [illegible] విద్యార్థులకు తగిన శిక్షణ[illegible] పూనా విశ్వవిద్యాలయంలో ప్రత్యేక తరగతులు త్వరలో ప్రారంభించాలని నిశ్చయించబడింది.

నోటీసు

నమ్మెచేస్తున్నట్టి వాటర్ వర్క్సు డిపార్టుమెంటు కార్మికులు ఈ ప్రకటన కెలుపడిన రెండు రోజులలోపుగా తప్పక డ్యూటీకివచ్చి రిపోర్టుచేయవలెను. లేనట్లయితే వారి సర్వీసులను అంతమొందించి, వారికి బదులుగా ఇతరులను నియమించుటకు తగు ఏర్పాట్లు చేయబడును-

(సం.) ఆర్. జి. బార్గాంకర్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. హైద్రాబాదు
వాటర్ వర్క్సు డివిజన్.

భవనము కావలెను

హైద్రాబాదు లేక సికింద్రాబాదు మధ్య ప్రాంతంలో టెలిఫోన్ రెవిన్యూ అకౌంట్సు ఆఫీసు ఉంచుటకు తంతి తపాలాశాఖకు ఒక భవనం కావలెను. భవన నేల విస్తీర్ణం కనీసం 7000 చ. అ. ఉండి అందులో నీటి సరఫరా శానిటరీ ఫిట్టింగులు, సీలింగ్ పంఖాలు మున్నగు వాటి సరఫరా సౌకర్యాలు ఉండవలెను. అట్టి భవనములు గల యజమానులు మరుతులతోపాటు పూర్తి వివరములను తెలియజేస్తూ 1956 నవంబరు 15 లోగా హైద్రాబాదు-దక్కన్ 1. తంతి తపాలాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ యస్. యం. ముత్తుకు దరఖాస్తులు పెట్టుకోవలెను.

పెండ్లి, బంగారు ధరలు

నమూద్రాల రాఘులు గారి చంద్రయ్య దుకాణం, సిద్ధంబర్ బజార్ టెలిఫోన్ నం.4890.

హైద్రాబాదు, అక్టోబర్ 25	
బంగారం	103-4-0
అశోకచక్ర	103-14-0
నవరసు	68-8-0
వెండి 100 తు॥	171-8-0
చిల్లర	1-12-0

ఫిలిమ్‌స్తాన్ వారి పంచరంగుల మొదటి చిత్రము.

ఫిలిమ్‌స్తాన్ వారి

"దుర్గేశ నందిని"

తా॥ బినారాయ్, ప్రదీప్‌కుమార్, నళినీజయవంత్, జీవన్, అజిత్, నిగార్ సుల్తాన.

త్వరలో వచ్చుచున్నది.

అశోక్ హైద్రాబాదు. మనోహర్ సికింద్రాబాదు.

ఫిలిమ్‌స్తాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ప్రయివేటు) లిమిటెడ్.

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రావ్యమైన సంగీతము అద్భుత ఘట్టములతో నిండిన చిత్రము.

జె. హెచ్. ఫిలిమ్స్ వారి 'కాలాచోర్'

తారలు: చిత్ర, అమర్‌నాథ్, సుందర్, మదన్‌పురి, రణ్‌ధీర్, కుమ్‌కుమ్.

నిర్మాత: అనూప్ శ్వాత్రా. సంగీతం: సర్‌దుల్ శ్వాత్రా.

డైరెక్షన్: రవికపూర్.

స్టేట్ హైద్రాబాద్. పిక్చర్ హౌస్ సైఫాబాద్. చిత్ర సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30 9-30 గంటలు.

Trupix సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

నగరములో ప్రతివారు ఈ చిత్రమును గురించే చెప్పుకొనుచున్నారు.

జోయా పిక్చర్స్

"బాలసన్యాసమ్మ కథ"

(తెలుగు)

నటవర్గము: కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం, సురభిబాలసరస్వతి,

రాజేశ్వర్ సికింద్రాబాద్. రాహత్ హైద్రాబాద్. కమల్ హైద్రాబాద్.

మార్కండేయ వరంగల్.

నేడు 3 ఆటలు. సా॥ 2-30, 6-0 అండ్ 9-30 గం॥

అడ్వాన్సు బుకింగ్:- అన్ని థియేటరులలో హెచ్చు తరగతులకు రెండు క్లాసులకు ఇవ్వబడును.

నోటు:- ప్రజల సౌకర్యార్థము రహత్ మహల్‌లో 2 వ ఆటచూచిన ప్రేక్షకులకు థియేటరునుండి హైద్రాబాదుకు పోవుటకు, సికింద్రాబాదు పోవుటకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు గలదు. (పూరా రిలీజ్)

Cima

బాక్స్ ఆఫీస్ రికార్డులన్నిటికన్న మిన్నయని ఆంధ్రదేశమంతట అద్భుతముగా పొగడబడుచున్నది.

శ్రీ భక్తిరసమును చూపించునట్టి మహత్తర చిత్రము.



మహి ప్రొడక్షన్స్ వారి

"శ్రీ గౌరీ మాహాత్మ్యం"

తెలుగు [మంగళ గౌరీ వ్రత కథ]

సంగీతము: యోగానంద్ తారాగణం: శ్రీరంజని, సూర్యకాంతం, ఎస్. టి. రామారావు, రేలంగి, సి. ఎస్. ఆర్, అండ్ ముక్కామల.

దర్శకత్వము: యోగానంద్.

తదుపరి మార్పు: సాగర్ హైద్రాబాదు. ప్యారమౌంట్ సికింద్రాబాదు.

మరియు రాజరాజేశ్వరి వరంగల్.

Trupix విజయా రిలీజ్.

Edited, Printe& Published by N. NarothamReddy M. A., atthe Golkonda Publicatons Ltd. Hyderabad-Dn.